# ఈనెల 31 లోపు ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే రాయితీ

### మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య



**హుజురాబాద్, రూరల్ :** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లిస్తే ప్రభుత్వ%శీ% ఇచ్చే రాయితీ వర్తిస్తుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై అధికారులతో లే ఔట్ ప్లానర్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాలని అన్నారు. గడువులోగా చెల్లించిన వారికి ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని, ఒకవేళ రుసుము చెల్లించిన వారి దరఖాస్తు తిరస్కరణకు గురైతే చెల్లించిన డబ్బులు ఉండి 10 శాతం డబ్బులు తగ్గించి మిగతా డబ్బులు కట్టిన వారి అకౌంట్ లోకి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, వినయ్, ప్లానర్ నలువాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 11 | మార్చి | 2025 ▪ పేజీలు:3


# వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కల్యాణం

**నమో నరసింహ' నామస్మరణతో**

**మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ**

**ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ**

**ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి**



000

**ఇల్లందకుంట, మార్చి12( ప్రజా జ్యోతి) :** ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలోని గుట్టల పైన కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మి నృసింహస్వామి కళ్యాణం మంగళవారం ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా శోభిల్లుతు ఉండగా ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తుల 'నమో నరసింహ' నామస్మరణతో స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. స్వామివారి కళ్యాణోత్సవ వేళ భక్త జనమంతా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘట్టాన్ని కనులారా తిలకించారు. దివ్య ముహూర్త సమయమైన దేవతామూర్తుల శిరస్సు పై జీలకర్ర బెల్లం పెట్టారు. మంగళ సూత్ర ధారణను పండితులు రమణీయంగా సాగించారు. తలంబ్రాల ఘట్టాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీట్ల చంద్రమౌళి, వైస్ చైర్మన్ మూడేళ్ల రమేష్, క్యాషియర్ చుక్క వెంకటేశ్వర్లు, చిన్న కోమటిపల్లి మాజీ సర్పంచ్ చెట్ల సరోజన-నాగన్న, ఉపసర్పంచ్ చుక్క రవి,ఆలయ ధర్మకర్తలు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మూడేడ్ల శ్రీనివాస్, వెల్లి శేషు, బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్, గూడెపు రమేష్, మారేపల్లి రాజయ్య, భక్తులు పాల్గొన్నారు..

# నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

**ప్లాంట్ నిర్మాణానికి**

**బి.హెచ్.ఇ.ఎల్ తో ఒప్పందం**

**సింగరేణి సీఎండీ బలరామ్**



**గోదావరిఖని , మార్చి 11 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా జైపూర్ 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ను నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశానికి సింగరేణి తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు,డైరెక్టర్ (ఆపరేషన్స్) ,ఎల్.వి.సూర్యనారాయణ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ,సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ హెడ్ పార్థసారథి దాస్,జీఎం జోగేష్ గులాటి,ఇతర అధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు పై చర్చించారు.ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గరిష్టంగా 4 సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ,40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు.ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు వస్తాయన్నారు.ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్,టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతో పాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుందని,2016లో సింగరేణి ఆధ్వర్యంలో 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు రూ.450 కోట్ల వరకు లాభాలను ఆర్జిస్తుందన్నారు.ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించిందని,ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందన్నారు.ఇదే ప్రాంగణంలో సింగరేణి మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని,దీంతో కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు.ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో రూ.300 కోట్ల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉందని,ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుందన్నారు.

అనంతరం బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ సింగరేణి పవర్ ప్లాంట్ ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందన్నారు.నిర్మాణ పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు.గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

# యువత ఆలోచనలకు వీ హబ్ సహకారం

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 11 :** యువత ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు వీ హబ్ సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు జాబ్ చేసే ధోరణి నుంచి జాబ్ లు సృష్టించాలనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచి మనం పెరిగిన వాతావరణం ఒక మంచి జాబ్ దొరికితే లైఫ్ సెటిల్ అవుతుంది అని ఆలోచన మనకు ప్రేరేపిస్తుందని, వీ హబ్ ద్వారా యువతకు మరో వైపు గల అవకాశాలు, యువత ఆశయాలకు తోడ్పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో వినూత్న ఆలోచనలు చేసి యువత పెద్ద పెద్ద కంపెనీలను స్థాపించిందని తెలిపారు. స్విగ్గి, ఓయో, రాపిడో, ఓలా వంటి వివిధ కంపెనీలు చిన్న చిన్న ఆలోచనలతో ప్రారంభమయ్యాయని అన్నారు. యువత తనకు పరిమితులు విధించుకోవద్దని, మనం ఆలోచిస్తే సమాజంలో అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. చిన్న చిన్న ఆలోచనలతో వచ్చే యువతకు వీ హబ్ ద్వారా వివిధ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.మన చుట్టూ ఉన్న ఏదైనా సమస్య పరిష్కారానికి యువత ఐడియా తో వస్తే దాన్ని కాదే రూపం దాల్చేందుకు అవసరమైన ఫైనాన్స్ సపోర్ట్, మార్కెటింగ్, ప్రోడక్ట్ తయారీ వంటి వివిధ దశల్లో తోడ్పాటు అందించేందుకు వీ హబ్ పని చేస్తుందని అన్నారు. యువత ఆలోచనకు సపోర్ట్ చేసేలా వీ హబ్ లో ఎకో సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ, 2018 లో వీ హబ్ ను గ్లోబల్ ఎకనామిక్ సమ్మెట్లో భాగంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సోషల్ ఇంపాక్ట్ లో భాగంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ అందిస్తామని తెలిపారు. 17 నుంచి 23 వయసు మధ్యలో గల మహిళ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని అన్నారు. వీ హబ్ ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సోంత ఐడియా ఉన్న మహిళలకు సోంత వ్యాపార ఏర్పాటుకు అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోట్లపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా రిసోర్స్ పర్సన్ రవి



000

**కాల్వ శ్రీరాంపూర్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో గల పాఠశాలలను జిల్లా రిసోర్స్ పర్సన్ రవి మంగళ వారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు ఈయన వెంట ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాసరెడ్డి ఆర్అనిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వేశ్వరస్వామి, శివాలయం వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కాల్వశ్రీరాంపూర్, ప్రజా జ్యోతి, మార్చి 11:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల విశ్వేశ్వర స్వామి శివాలయం దేవాలయాల 8వ వార్షికోత్సవాన్ని మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచులు లంక రాజేశ్వరి జక్కెరవీందర్ గౌడ్ ఆలయ చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి వైస్ చైర్మన్ బసవత్తుల జ్ఞానేంద్ర చారి కోశాధికారి రమేష్ ఆలయ నిర్మాణ దాత అక్కినపల్లి ప్రభావతి కామెడీ పద్మ శ్రీనివాసరెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామగుండాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మాట్లాడుతున్నఎమ్మెల్యే

**గోదావరిఖని , మార్చి 11 (ప్రజా జ్యోతి) :** అధునాతన యంత్రాలతో పారిశుధ్య విభాగాన్ని బలోపేతం చేసి రామగుండంను స్వచ్ఛ నగరం గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 76 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బ్యాక్ హెూ లోడర్ యంత్రాలు రూ. 4.70 లక్షల హ్యాండ్ ఫాగింగ్ యంత్రాలను రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి మంగళవారం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ పై పారిశుద్ధ్య వాహనాల అద్దె భారం పడకుండా సింగరేణి,ఎన్ టి పి సి,ఆర్ ఎఫ్ సి ఎల్, జెన్ కొ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు,కేశోరాం సిమెంట్ కంపనీలను భాగస్వామ్యం చేస్తూ నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగానికి అవసరమైన కొత్త యంత్రాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ ఇ శివానంద్,ఇ ఇ రామన్,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమారస్వామి,తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బొంతల రాజేష్,ముస్తఫా,కాంట్రాక్టర్లు విశ్వతేజ,మెరుగు రాజేష్,విక్రమ్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్ మార్చి 11 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం మండల పట్టణానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు ? 38,04,408/-రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అనంతరం సుల్తానాబాద్ పట్టణంలోని 6వ, 7వ వార్డుల్లో రూ. 42 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే 10 సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే చరిత్ర సృష్టించింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య

**సుల్తానాబాద్ మార్చి 11 (ప్రజా జ్యోతి). :** అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి అవమానించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని. మళ్ళీ



000

ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఇదే కాకుండా దేశంలో, రాష్ట్రంలో మహానుభావుల విగ్రహాలను అవమానించడం, ధ్వంసం చేయడం చేయడం పట్ల వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం అంటే యావత్ దేశాన్ని అవమానించడమే అవుతుందని, దుండగులు ఎంతటి వారైన సరే వారిపై రాజద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కుల కలిపించిన మహానుభావుడు, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచమే గుర్తించన విశ్వ మేధావి అంబేద్కర్ కు ఈ రకంగా జరుగుతున్న అవమానాలను బహుజనులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ముక్త కంఠంతో ఖండించాలని కోరారు.

# నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 11 :** ప్రభుత్వ గురుకులాల లో చదివే బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పెద్దపల్లిలోని రంగంపల్లి లో ఉన్న మహాత్మజ్యోతిభా పూలే బీసి బాలికల గురుకులాన్ని తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు. సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, గురుకులంలో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. హాస్టల్ కు విద్యార్థుల కోసం వచ్చే గుడ్లు కూరగాయలు, పండ్లు, బియ్యం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. 2 రోజుల మించి గుడ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు ఫ్రెష్ గుడ్లు విద్యార్థులకు అందించాలని అన్నారు. బీసి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు విద్యార్థినులు పూర్తి స్థాయిలో సిద్ధం అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గురుకులంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ మణీ దీప్తి, ఉపాధ్యాయినులు విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం సీపీ ని కలిసిన సింగరేణి అర్జీవన్ జీఎం

**గోదావరిఖని , మార్చి 11 (ప్రజా జ్యోతి) :** సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను కలిశారు. ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ బాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. జీఎం వెంట ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి ఉన్నారు.



# జాతీయ స్థాయి పోటీలలో జిల్లా విద్యార్థినుల ప్రతిభ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి 11:** జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు 2005లో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ, మార్చ్ 9న పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ %ఱ% కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 4 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించారని అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మూడు బంగారు



పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులకు ఒక బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులకు రెండు వెండి పథకాలు వచ్చాయని తెలిపారు.జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్ , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# రూ.436ల ప్రీమియంతో రూ.రెండు లక్షల బీమా

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 11 :** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా 436 రూపాయల ప్రీమియం తో 2 లక్షల బీమా లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో పి.ఎం.జే.జే.బి.వై పథకం కింద సంబంధిత కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద గత 2 సంవత్సరాలలో పెద్దపెల్లి జిల్లా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బ్రాంచ్ ద్వారా 20 మందికి బీమా క్లెయిమ్ సెటిల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్నవారు సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లించి పి.ఎం.జే.జే.బి.వై లో చేరవచ్చని, 55 సంవత్సరాల వయసు వరకు ప్రీమియం రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. బీమా కట్టిన వారు సాధారణంగా 30 రోజుల తరువాత మరణిస్తే , ప్రమాదవశాత్తు 24 గంటల తరువాత మరణిస్తే దరఖాస్తు చేసుకున్న 5 పని దినాలలో రెండు లక్షల రూపాయల బీమా



000

సొమ్ము అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పీ.ఎం.జే.జే.బి.వై ప్రీమియం చెల్లించిన నూనె రవి గుండెపోటుతో మరణించడంతో అతని సతీమణి నూనె లక్ష్మి కి డెత్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకున్న 5 రోజులలో బీమా సోమ్ము 2 లక్షల రూపాయలు అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా పీ.ఎం.జే.జే.బి.వై పథకాన్ని వినియోగించుకోవాలని తప్పనిసరిగా ప్రీమియం చెల్లించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, ఇండియన్ పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్ ,మేనేజర్ మోహన్ సాయి, తదితరులు పాల్గొన్నారు .

# ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

### నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
### జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

**(ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట, మార్చ్, 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ మాలమహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్య చేశారు. పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును మాల మహానాడు స్వాగతిస్తుందని వారు తెలిపారు. ఈ తీర్పుతో కులదురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని సోమవార%శీ% నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా 2018లో వైశ్యకులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడని పెరుమాళ్ళ ప్రణయ్ అనే మాల కులానికి చెందిన దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవితఖైదు విధించి ఇచ్చిన తీర్పును మాల మహానాడు సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృతకు బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 128 కులదురహంకార హత్యలు జరిగాయన్నారు. మొన్నటికి మొన్న సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణను హత్యచేసారని, నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట్ల హత్యలు




చేసిన కులదురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. కులదురహంకారులను పౌరసమాజం ప్రజాసంఘాలు రాజకీయపార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతిరావుకు మద్దతుగా హంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరిని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కులదురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు. ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరపున ఉన్న బంధువులుగాని కిరాయి హంతకులుగాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణనష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు. జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో మొదటి నుంచి మాలమహానాడు సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు. అమృతకు అండగాఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు. ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు మాల మహానాడుతో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు మాలమహానాడు కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

# సిసి కెమెరాలతో నేరాలను పసిగట్టవచ్చు

### సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన కార్యక్రమం
### మంథని సీఐ రాజు ముత్తారం ఎస్సై నరేష్..

**ముత్తారం మార్చి, 11 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కేషన్ పల్లి గ్రామంలో మంగళవారంరోజు పోలీస్ కమీషనర్ అదేశాల మేరకు ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ప్రజలకు డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, %జజ% కెమెరాల ఉపయోగాలు పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు.

ఈ సందర్భంగా మంథని సీఐ రాజు మాట్లాడుతూ.. గ్రామం లో ఉన్న శాంతి భద్రతల గురించి తెలుసుకొని మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయం లో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100 కు కాల్ చేయలని దగ్గరలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధి లోని వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా అత్యవసర సమయంలో పోలీస్ డయల్ -100 ను ఉపయోగించుకోవాలని సూచించారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని , చిన్న చిన్న రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని అన్నారు. హెల్మెట్ లేకుండా , డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్, తల్లిదండ్రులు మైనర్ లకు వాహనాలు నడపడానికి ఇవ్వద్దని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు మైనర్ డ్రైవింగ్ చాలా నేరం అని సూచించారు. నేర చెదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే %జజ% కెమెరాలను కాలనీలలో ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు ముందుకు రావాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించి ఎన్ సి ఆర్ పి నేషనల్ సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చెయ్యాలని, సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం ద్వారా అడ్వటేజ్మెంట్ , ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు అని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్ లకు స్పందించవద్దు అని తెలిపారు. తక్కువ రేట్లకు వస్తయనీ ఫోన్ చేసి తెలిపినప్పుడు వాటిని నమ్మి మోసపోవద్దు బ్యాంకు ల నుండి గానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి అనిగాని ఫోనే చేసి మొబైల్ ఓటిపి అడిగితే చెప్పవద్దు అని, బ్యాంకు వారు ఎప్పుడు ఫోనే చేసి %ూూ% వివరాలూ అడగరు అనీ విషయన్ని గుర్తించాలని అన్నారు.దేశ



# మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ త్వరలో ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు
### స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 11 :** మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించేందుకు జిల్లాలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను వీ-హబ్ సహాకారంతో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో మహిళల వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ-హబ్ సహాకారంతో త్వరలో మహిళ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభిస్తామని తెలిపారు. స్వశక్తి మహిళ సంఘాలకు వ్యాపారాల అభివృద్ధి, ఎంఎస్ఎంఈ పై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్య అభివృద్ధి అవకాశాలు, వీటి ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాన్ని తెలియజేశారు. వ్యాపార అభివృద్ధి శిక్షణలు భాగంగా ఉత్పత్తి తయారీ మార్కెటింగ్ బ్రాండింగ్ వ్యాపార నిర్వహణ అంశాల లో మహిళలకు శిక్షణకు ఇచ్చి వ్యాపారాన్ని పెంచుకునే మార్గాన్ని అందించనున్నట్లు తెలిపారు. నైపుణ అభివృద్ధిలో భాగంగా ఆహార ఉత్పత్తి కలలు హస్తకళలు టెక్స్టైల్స్ వంటి రంగాల్లో సేమ్ ఉపాధి సాధనకు కావాల్సిన శిక్షణ అందిస్తామని అన్నారు. మహిళలు తాము అనుకున్న రంగంలో ఓపికతో ఉంటే విజయాలు సాధించవచ్చని కలెక్టర్



తెలిపారు. ఒక వ్యాపారం ప్రారంభించిన వెంటనే అధిక లాభాలు రావడం సాధ్యం కాదని, ఒక 6 నెలలు, సంవత్సరం పాటు కష్టతరంగా ఉన్న తట్టుకునే నిలబడినప్పుడే మన వ్యాపారం అభివృద్ధి పొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, వీ- హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముం ళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.